A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 123 మంగళవారం నవంబర్ 21- 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 20: స్కిల్ డెవలప్మెంట్ కేసు లో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చెయ్యడం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి అలజడి ని రేపిందో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు.పెద్ద వయస్సులో చంద్రబాబు నాయుడు ని జైలు లో 50 రోజుల పాటు వెయ్యడం పై ప్రతిపక్ష పార్టీలు కూడా తప్పుబట్టాయి. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అయితే నేరుగా రాజమండ్రి సెంట్రల్ జైలు కి వెళ్లి చంద్రబాబు నాయుడు ని కలిసి, బయటకి వచ్చి జైలు ముందే పొత్తుని ప్రకటించాడు. ఈ పొత్తు ప్రకటన తర్వాత వైసీపీ ఓటమి ఖరారు అనేది అందరికీ అర్థం అయిపోయింది. కచ్చితంగా టీడీపీ – జనసేన పార్టీలు గెలుస్తాయనే నమ్మకం తో ఉన్నారు ఇరు పార్టీల కార్యకర్తలు.ఇకపోతే చంద్రబాబు నాయుడు గత కొద్దిరోజుల క్రితమే షార్ట్ టర్మ్ బెయిల్ మీద విడుదలైన సంగతి అందరికీ తెలిసిందే. పూర్తి స్థాయి బైలు పై నవంబర్ 20 వ తారీఖున,ఆ నాగ నేడు తీర్పు ఇస్తామని చెప్పుకొచ్చారు. నేడు విచారణ జరిపిన తర్వాత కాసేపటి క్రితమే చంద్రబాబు బైలు ని మంజూరు చేస్తున్నట్టుగా హై కోర్టు తీర్పు ఇచ్చింది. మొన్న ఇచ్చిన షార్ట్ టర్మ్ బెయిల్ లో చంద్రబాబు నాయుడు కి మీడియా ముందుకు వచ్చి మాట్లాడేందుకు కానీ , రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కానీ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. కానీ ఈ నెల 29 వ తారీఖు నుండి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనుమతిని ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది హై కోర్ట్.

ఇక 29 వ తేదీ తర్వాత నుండి చంద్రబాబు నాయుడు రాజకీయ యాత్ర తిరిగి ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. అలాగే నారాలోకేష్ 'యువగళం' పాదయాత్ర కూడా మళ్ళీ ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉందట. మరో పక్క టీడీపీ – జనసేన ఉమ్మడి కార్యక్రమాలు ఎలాగో జరుగుతూనే ఉంటాయి. మరో విషయం ఏమిటంటే చంద్రబాబు నాయుడు జైలు నుండి బయటకి వచ్చిన తర్వాత టీడీపీ – జనసేన బలం ఎవ్వరూ ఊహించని రేంజ్ కి పెరిగింది. అసలు ఎన్నికల ప్రచారం చెయ్యాల్సిన అవసరమే లేదని, ఇంట్లో కూర్చున్నా కానీ గెలిచేస్తారు అంటూ కార్యకర్తలు ధీమాని వ్యక్తపరుస్తున్నారు. కానీ



పవన్ కళ్యాణ్ 'వారాహి విజయ యాత్ర' , అలాగే లోకేష్ 'యువ గళం' పాద యాత్ర, ఈ రెండు కూడా డిసెంబర్ నెలలో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా మొదలైనట్టు సమాచారం.

# విభజన కారణంగా ఏపీకి తీవ్ర నష్టం జరిగింది

## -: సీఎం జగన్

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా విభజన చట్టంలోని అంశాలు అమలుకు నోచుకోలేదని సీఎం జగన్ అన్నారు. విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం జరిగిందని, విభజన చట్టంలోని హామీల అమలు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇప్పటివరకు ఇవ్వలేదని, పోలవరం నిధుల హామీ నెరవేర్చలేదని, తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన విద్యుత్ బకాయిలు ఇంకా రాలేదని అన్నారు.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రేపు రాష్ట్ర విభజన అంశాలపై సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశంలో విభజన హామీలు, 13వ షెడ్యూల్ లోని సంస్థలు, తదితర అంశాలపై చర్చించనున్నారు. ఈ కీలక సమావేశం నేపథ్యంలో, ఏపీ సీఎం జగన్ సీఎస్ జవహర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో నేడు సమీక్ష సమావేశం చేశారు. ఈ సందర్భంగానే పై వ్యాఖ్యలు చేశారు



# లోకేష్ యువగళంపాదయాత్ర పున: ప్రారంభం..!



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్20:
ఏపీ రాజకీయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. చంద్రబాబు కేసులతో టీడీపీలో డైలమా కొనసాగుతోంది. పవన్ కల్యాణ్ అటు తెలంగాణ లో బీజేపీతో..ఏపీలో టీడీపీతో పొత్తు కొనసాగిస్తోంది. ఇదే సమయంలో నారా లోకేశ్ తన తండ్రి అరెస్ట్ తో నిలిచిన యువగళం తిరిగి ప్రారంభించేందుకు నిర్ణయించారు.నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభించేందుకు ముహూర్తం నిర్ణయించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ 9వ తేదీన యువగళం పాదయాత్ర నిలిచిపోయింది. పాదయాత్ర నిలిచిపోయిన చోట నుంచి తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ నెల 24వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానుంది. చంద్రబాబు అరెస్ట్ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో లోకేశ్ యాత్ర ఆగింది. ఇక, చంద్రబాబు అరెస్ట్ తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాల పరామర్శ యాత్ర భువనేశ్వరి ప్రారంభించారు. కానీ, చంద్రబాబు మధ్యంతర బెయిల్ పైన విడుదల కావటంతో ఆ యాత్రను నిలిపివేసారు. ఇప్పుడు ఈ యాత్ర నిలిపివేయటం పైన ప్రశ్నలు మొదలయ్యాయి.

ఇక, లోకేశ్ యాత్ర ప్రారంభించిన త్వరలోనే విశాఖలో ముగించేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు గతంలో వస్తున్న మీకోసం పాదయాత్రను విశాఖలో ముగించారు. అదే సెంటిమెంటుతో లోకేష్ కూడా విశాఖలోనే పాదయాత్ర ముగించాలని నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాదయాత్రను కుదించే యోచనలో పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, చంద్రబాబు కేసుల వ్యవహారం తేలకపోవటం..జనసేనతో పొత్తు వేళ సీట్ల సర్దుబాటు..ప్రచారం వంటి అంశాలతో పాటుగా పార్టీ వ్యవహారాల కోసమే లోకేశ్ యాత్ర కుదించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ ఎన్నికల తరువాత పవన్ కల్యాణ్ తన వారాహి యాత్ర కొనసాగించాలని భావిస్తున్నారు.

సుప్రీం తీర్పు తర్వాతే పవన్ యాత్ర ఉత్తరాంధ్రలో కొనసాగించాలని పార్టీ సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. గోదావరి జిల్లాలతో పాటుగా ఉత్తరాంధ్రలో పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకోవాలనేది టీడీపీ – జనసేన వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో, లోకేశ్ ముందుగా ఇచ్ఛాపురం వరకు యాత్ర కొనసాగించాలని భావించినా..విశాఖలోనే ముగించనున్నారు. ముగింపు సభకు కోర్టుల్లో చోటు చేసుకొనే పరిణామాల్లో వెసులుబాటు దక్కితే చంద్రబాబుతో పాటుగా పవన్, బాలయ్య హాజరు కానున్నారు. ఇక..విశాఖ నుంచి పవన్ తన యాత్ర ప్రారంభించనున్నారు. ఒకటి రెండు రోజుల్లో సుప్రీంలో చంద్రబాబు క్వాష్ పైన తీర్పు వెలువడతుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. ఆ తీర్పు తరువాత పూర్తి స్థాయి కార్యాచరణ ఖరారయ్యే అవకాశం ఉంది.

# ఏపీలో మహిళలకు సీఎం జగన్ శుభవార్త..!


ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 20: ?

వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడ ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. మహిళలకు ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన లోన్లపై కీలక నిర్ణయం తీసుకున్నారు.. వడ్డీని తిరిగి చెల్లించాలని ఆదేశించారు. అలాగే అధికారులకు మరికొన్ని కీలక సూచనలు చేశారు.
ఇళ్ల నిర్మాణం వేగవంత చేయాలని ఆదేశం
పలు కీలక సూచనలు చేసిన అనంతరం
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గృహ నిర్మాణ శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. నవరుత్నాలు%--%పేదలందరికీ ఇళ్లు పథకం పురోగతిని పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా నిరుపేద అక్కచెల్లెమ్మల ఇంటి నిర్మాణం కోసం మంజూరు చేసిన బ్యాంకు రుణాలకు సంబంధించి వడ్డీ డబ్బుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ఇళ్ల లబ్ధిదారులపై భారం పడకుండా అదనపు సాయం కింద పావలా వడ్డీకి రూ.35 వేల చొప్పున బ్యాంకు రుణాలను అందిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకూ మంజూరు చేసిన రుణాలకు సంబంధించి ప్రభుత్వం భరించే వడ్డీ మొత్తాన్ని జమ చేసేందుకు సన్నాహాలు చేయాలని సూచించారు.

హౌసింగ్ కింద ఇళ్లనిర్మాణం వేగాన్ని పెంచాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గడిచిన అక్టోబరులో 7.43 లక్షల ఇళ్లను ఇప్పటికే అక్కచెల్లెమ్మలకు అందించామని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి నాటికి మరో 6 లక్షల ఇళ్లు పూర్తిచేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. వీటికి సంబంధించిన పనులు చాలా చురుగ్గా సాగుతున్నాయని.. అలాగే అక్టోబరులో లబ్ధిదారులకు అందించిన ఇళ్లకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై నిశితంగా పరిశీలన చేశామన్నారు. కరెంటు, తాగునీరు సదుపాయాలను కల్పించామని.. మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు అధికారులు.

ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ జరపాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. ఎక్కడ ఏ సమస్యను గుర్తించినా వెంటనే దాన్ని సరిదిద్దేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణాలు పూర్తిచేసుకున్న ప్రతి ఇంటినీ ఆడిట్ చేసి సదుపాయాలు ఉన్నాయా? లేవా? అన్నదానిపై ఆడిట్ నిర్వహించాలన్నారు. కరెంటు, తాగునీరు, సోక్ పిట్స్ ఉన్నాయా? లేవా? అన్నవాటిపై ఆడిట్ చేయించాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటిరకూ 12,72,143 మంది అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీకే రూ. 35వేల చొప్పున రుణాలు ఇచ్చామన్నారు.

అక్క చెల్లెమ్మలు రూ. 4,483 కోట్ల రుణాలు అందుకున్నారని.. పావలా వడ్డీ రుణాలపై చెల్లించాల్సిన మిగిలిన వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇప్పటివరకూ తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలని సీఎం ఆదేశించారు. టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు సీఎం జగన్. లబ్ధిదారులతో



ఏర్పాటుచేసిన అసోసియేషన్లు సమర్థవంతంగా పనిచేసేలా వారికి తగిన అవగాహన కల్పించాలని.. ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన ఆస్తిని ఎలా నిర్వహించుకోవాలన్నదానిపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా భవనాలు నిరంతరం నాణ్యతగా ఉండేలా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోగలుగుతారని.. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# తాటాకు చప్పుళ్లకు బెదరం..!

## ఏపీ బీజేపీ చీఫ్ పురందరేశ్వరి.

ఆంధ్ర ప్రగతి ప్రకాశంజిల్లా నవంబర్ 20:
వ్యక్తిగత దూషణలకు దిగినా.. బీజేపీ వారి తాటాకు చప్పుళ్లకు బెదరదు అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి..ప్రకాశం జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుంది అన్నారు.

3



# నంద్యాలలో అంగరంగ వైభోగంగా లక్ష దీపోత్సవం..!

## -26 న శివగణముల శోభాయాత్ర. -27 న శివోత్సవం.

## -మహా రుద్రాభిషేకం. -శివ పార్వతుల కళ్యాణం. -ప్రథమనందీశ్వర క్షేత్రం లో దీపోత్సవం.

ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ 20:
నంద్యాల పట్టణం శ్రీ ప్రధమ నందీశ్వర దేవాలయంలో కార్తీక శివోత్సవం,లక్ష దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,నంద్యాల జెడ్పీటీసీ గోపవరం గోకుల కృష్ణారెడ్డి పేర్కొన్నారు.స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో విలేఖరుల సమావేశం లో పేర్కొన్నారు.కొత్తూరు సుబ్బారాయుడు స్వామి ఆశీస్సులు,అలంకార బ్రహ్మ శ్రీ మాన్ శృంగారం అత్రేయచార్యుల నిర్వహణలో గోపవరం స్వాతి,గోపవరం గోకుల కృష్ణారెడ్డి ప్రజలందరికీ ఆహ్వానం పలుకుతున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో కార్తీక మాసంలో,కార్తీక పౌర్ణమి రోజు శివుడు కు ఇష్టమైన నవనందులకు ప్రతీక అయిన నంద్యాలలో శోభాయాత్ర,మహారుద్రాభిషేకం,శివ పార్వతుల కళ్యాణం తో పాటు అంగరంగ వైభవంగా లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.నవనందులలో ఒకటైన శ్రీ ప్రదమనంధి ఆలయం సమీపంలో భారీగా ఏర్పాటుచేస్తామని అన్నారు.ఈ నెల 26 న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి శివగణములయుక్త శోభాయాత్ర మేళ తాళాలు తో నంద్యాల ప్రజలు ఎప్పుడూ చూడని విధంగా కన్నుల పండుగగా ఏర్పాటుచేస్తామని అన్నారు.27 న ఉదయం చతుర్వేది పఠనంతో ప్రారంభించి గణపతి పూజా, మహారుద్రాభిషేకం,శివపార్వతుల



కళ్యాణం,జ్వాలాతోరణం,అనంతరం కన్నుల పండువగా లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు.కుల మతాలకు అతీతంగా నంద్యాల ప్రజలు దైవ చింతన,దైవారాధన,అందరూ సుఖశాంతులతో కరవు నుంచి బయటపడాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ లో 13 ఏళ్లుగా ఒక టివి ఛానల్ లో చూసి అనందిస్తున్నామని ఎలాంటి మహాభాగ్యం ను చౌదరి సహాయ సహకారాలతో నంద్యాల ప్రజలు లక్ష దీపోత్సవం మన ప్రాంత వాసులకు అవకాశం లభించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.నంద్యాల అంటేనే నవనందులకు ప్రసిద్ధి,ప్రతి ఏటా శివయ్య అనుగ్రహిస్తూ నవనందులలో వరస క్రమంగా కోటి దీపోత్సవం లాక్షంగా పెట్టుకున్నామని అన్నారు.ఖర్చుకు వెనకాడకుండా సంకల్ప లక్షంతో 100 అడుగుల స్టేజి తో 20 ఎకరాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో



పాల్గొనే భక్తులకు దీపాలు,వత్తులు,నూనె ఉచిత సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. శివరాత్రిలో నవ నందుల. ప్రదక్షన ఎంత విశిష్టతో ఈ మహా యజ్ఞంలో పాల్గొనే వారందరూ పుణ్యాత్ములు అవుతారనే నానుడి అన్నారు.నంద్యాల కేంద్రంగా పలు శివాలయాలు మహానంది,శ్రీ శైలం,యాగంటి తో పాటు అహోబిలం తో పాటు నల్ల మల అడవిలో అశ్వత్తామ చేతులతో రుద్రకొడూర్ లో దేదీప్యమానంగా మహాశివలింగం ప్రతిష్టించారని పురాణాల్లో పెద్దలు చెప్పుకునేవారు.పూర్వకాలంలో రాజులు ఇలాంటి కార్యక్రమాలు చేసేవారని,దైవసంకల్పంతో చేస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ రెండురోజులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని దేశం,రాష్ట్రం కరవు భారీ నుండి కాపాడాలని భక్తితో పూజల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు

# ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలపై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:
నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ బీఈడీ విద్యార్థులకు బ్లాక్ టీచింగ్ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించుకోవడానికి విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇచ్చారనీ , అయితే ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలతో కొంతమంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు) కుమ్మక్కై ఎటువంటి బ్లాక్ టీచింగ్ నిర్వహించకపోయినా , ప్రాక్టికల్స్ జరపకపోయినా జరిపినట్లు నివేదికలు ఇస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతూ , విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారనీ ఆలిండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు లు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం నాడు నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో నంద్యాల డిప్యూడీ డీఈఓ మహమ్మద్ బేగ్ గారిని కలిసి సమస్యను వివరించి , వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎల్ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , ఆర్పీఎస్ఎఫ్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ సమస్యపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి , ఇలాంటి తప్పిదాలకు పాల్పడిన కొంతమంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు) లపై చర్యలు తీసుకొని , అందుకు భాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.స్పందించి నంద్యాల డిప్యూటీ డీఈఓ మహమ్మద్ బేగ్ మాట్లాడుతూ తక్షణమే ఈ విషయాన్ని జిల్లా స్థాయి అధికారులకు తెలియపరచి ,విచారణ జరిపి , బాధ్యులపై ఖఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ వేదిక నంద్యాల అధ్యక్షుడు మాయలూరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# శిల్పా మహిళా సహకార బ్యాంక్ ఆద్వర్యంలో ఘనంగా 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:
నంద్యాల పట్టణంలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సోమవారం శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకార జిల్లా అధికారులు వెంకటసుబ్బయ్య, వెంకటకృష్ణయ్యలు హాజరయ్యారు. ప్రధానంగా భారత దేశాన్ని 5ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా సాధించేందుకు సహకారం సంఘాల పాత్ర అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని కో ఆపరేటివ్ అధికారులు పేర్కొన్నారు. అనంతరం శిల్పా ముహిళా సహకార్ బ్యాంక్ ద్వారా మహిళలకు రుణాలను చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా శిల్పా ముహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ మాట్లాడుతూ...2010వ సంవత్సరం నంద్యాల పట్టణంలో మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ స్థాపించబడి నిరంతరంగా నేటికి 13 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా వేదింటి మహిళల ఆర్థిక మహిళా సహకార్ బ్యాంక్ నందు 13వేల మంది మహిళలు ఖాతాదారులుగా ఉన్నారని, వీరికి ఇప్పటికి 22 కోట్ల రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా భలోపేతం కావాలని, అలాగే చదువు కోవాలని అపుడే సమాజం, దేశం పురోభివృద్ధి సాధిస్తుందని తన మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి చెప్పిన విధంగా నేటికి వారి ఆశయాలకు అనుగుణంగా, సూర్తిగా తీసుకొని మహిళలకు రుణాలను అందజేస్తున్నామన్నారు. అలాగే రుణాలను అందించడమే కాకుండా ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టి ఎందరో మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ అందించి వారికళ్లపై వారు నిలబడి, వారి పిల్లలను, కుటుంబానికి చేదోడుగా నిలబెట్టడం గర్వంగా ఉందన్నారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అయినా వాటిని లెక్కచేయక పేదల కోసం కష్టనష్టాలకు ఓర్చి శిల్పామహిళా సహకార బ్యాంక్ను కొన సాగిస్తున్నామన్నారు. కో ఆపరేటివ్ అధికారులు మాట్లాడుతూ... నవంబర్ నెల 14వ తేదీ నుండి 20వ తేది వరకు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాటి మాజీ ప్రధాని నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో భాగంగా కో ఆపరేటివ్ సొసైటీల



అభివృద్ధికి కృషిచేశారన్నారు. వారి కృషికి గుర్తింపుగా ఈనెల 14వ తేది నుండి వారోత్సవాలను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల అభివృద్ధి, విజయగాథలు, భవిషత్తు ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించడం ఉంటుందన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ అందరి ఆశిస్సులతో అనేక సంవత్సరాలు ముందుకు సాగాలని ఆ సంఘం చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. శిల్ప మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ, శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సంధర్భం గా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండి రఫీ మాట్లాడుతువిద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ. 1650 కోట్లు పెండింగ్లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కుల లిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపేశాయి. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలి. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు. 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉంది. నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్లో ఉంది. విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదు. ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి. కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60% ఫీజు ఏ లెక్కలోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమే. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి.. జరిగిన మేలు శూన్యం. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని అర్జంటుగా ఫీజు రీయింబర్స్మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం .రాష్ట్ర వ్యాప్తం గా పోరాటం చేస్తామని వారు హెచ్చరించడం జరిగింది .ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ, నంద్యాల పట్టణ అధ్యక్షులు షైక్.షాహీద్, ప్రగతిశీల యువత సంఘం నంద్యాల పట్టణ నాయకులు ఆనంద్, పోల్గొన్నారు.ద



# తప్పుడు బయోమెట్రిక్ తో హాస్టల్ నడుపుతున్న కొణిదెల హాస్టల్ వార్డెన్ తిరుపాల్ ను సస్పెండ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:
లేని విద్యార్థులను ఉన్నట్టు చూపిస్తూ తప్పుడు బయోమెట్రిక్ వేయిస్తు, ప్రభుత్వం నుండి వస్తున్నటువంటి మెసేజ్ కాస్మోటి బిల్లులను స్వాహా చేస్తున్న కొణిదెల ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ తిరుపాల్ ను సస్పెండ్ చేయాలి.

సోమవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వీఆర్వో పుల్లయ్య కి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి కొణిదెల ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి వార్డెన్ తిరుపాల్ గారు కర్నూల్ నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ స్థానికంగాహాస్టల్ విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఏ ఎస్ డబ్ల్యూ ఓ సుబ్బారెడ్డి ఎందుకు ఆ హాస్టల్ ను విజిట్ చేయడం లేదు? ఎందుకు అతనిపైన చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా హాస్టల్లో ఉన్న విద్యార్థుల కన్నా ఎక్కువ మంది విద్యార్థుల పేర్లను ఆన్లైన్లో ఎక్కించి తప్పుడు బయోమెట్రిక్ ను వేస్తూ విద్యార్థులకు వచ్చేటువంటి మెస్సు కాస్మోటిక్ బిల్లులను స్వాహా చేస్తున్నటువంటి వార్డెన్ తిరుపాల్ పైన సోషల్ వెల్ఫేర్ జిల్లా స్థాయి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని



వారు ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ గా హాస్టల్ విజిట్ చేయడానికి వెళ్తే హాస్టల్లో వాచ్మెన్, వంట మనుషులు విద్యార్థులు ఎవరూ లేకుండా మొత్తం అన్ని రూములకు తాళాలు వేసి అదే రోజు సాయంత్రం కూడా బయోమెట్రిక్ లో విద్యార్థుల తంబులు ఏ విధంగా పడ్డాయో విచారణ చేపట్టాలని వారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి స్పందన కార్యాలయంలో డిఆర్ఓని ప్రశ్నించారు. ఒక హాస్టల్లో ఇంత జరుగుతున్నప్పటికీ సోషల్ వెల్ఫేర్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అనే విషయాలను పరిగణలోకి తీసుకుంటే వార్డెన్ తిరుపాల్ చేసేటువంటి సోషల్ వెల్ఫేర్ అధికారులు కూడా వాటా ఉంది అనేటువంటి ఆలోచనలు కనపడుతున్నాయని వారు తెలిపారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి స్పందించి కొణిదెల ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను తక్షణమే విజిట్ చేసి ఉన్నది లేనట్టు చూపించి తప్పుడు బయోమెట్రిక్ వేస్తూ కర్నూల్ నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థులకు అందుబాటులో లేనటువంటి వార్డెన్ తిరుపాలను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ గా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

# కార్తిక మాసం సందర్భంగా ధార్మిక సప్తాహం ప్రారంభం.

**-నేడు కాశీ జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మల్లిఖార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వాములరాక.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 20:
కార్తిక మాసాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కల్లూరు మండలం, పెద్ద టేకూరులో వెలసిన శ్రీ సిద్ద రామలింగేశ్వరాలయం నందు ధార్మిక సప్తాహం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, సద్గురు శ్రీ నాగలింగ శివాచార్య స్వాముల మఠాధిపతి శ్రీ ఎల్లప్ప స్వామి తెలిపారు. కర్నూలు జిల్లాలోని ధార్మిక ప్రవచకులచే వారం రోజుల పాటు కార్తిక మాస విశిష్టత గురించిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, 26వ తేదీ సహస్ర కార్తిక దీపోత్సవం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగర సంకీర్తన, ధ్వజారోహణం, అఖండ శివనామ సంకీర్తన, మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీ జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మల్లిఖార్జున విశ్వారాధ్య శివాచార్య స్వామితోపాటు, వివిధ పీఠాలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు హాజరవనున్నారని పీఠాధిపతులు శ్రీ ఎల్లప్ప స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు మేడా సుబ్రహ్మణ్యం స్వామి, బి.శ్రీరాములు, విశ్రాంత జిల్లా వైద్యాధికారి పూజారి మోక్షేశ్వరుడు, వైద్యం గిడ్డయ్య సేవాసమితి వ్యవస్థాపకులు వైద్యం రామానాయుడు, సత్సంగ ప్రముఖ్ రామకృష్ణ,భజన మండలి అధ్యక్షులు శివారెడ్డితో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ సీఎం చంద్రబాబుకు బయలు రావడం సంతోషకరం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హైకోర్టు వారు స్కిల్ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న మద్దికెర కైలాస్ టీడీపీ రాష్ట్ర ఎస్సిసెల్ అధికార ప్రతినిధి.

చంద్రబాబు కు రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరం

న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడాం.

తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని మద్దికెర కైలాస్. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మానుకోవాలని, జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఇప్పటికీ సీఐడీ బుకాయించడం సిగ్గుచేటు.

స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 53 రోజులు జైలులో ఉండటం చాలా దురదృష్టం. తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు భారతదేశ మరియు వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారందరూ కూడా వారి యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు. నిరసనలు, ఆందోళనలు, చేశారు.

ఎప్పుడు లేదు, ఒక నాయకుడిని అరెస్ట్ చేస్తే ప్రజల్లో ఆందోళన మరియు ఆగ్రహావేశాలు, చూసాము,.అన్యాయంగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని జైల్లో ఉన్నారు అనే బాధ.అని మద్దికెర కైలాస్.అన్నారు.

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లిక్కర్ తన బినామీల ద్వారా వ్యాపారం చేస్తూ సాయంత్రానికి తాడేపల్లి ప్యాలెస్ కి కోట్లు వెళుతున్నాయి. ఇసుక ద్వారా దాదాపు 40 వేల కోట్ల అవినీతి జరిగిందని మేము ఆధారాలు మా పార్టీ అగ్రన్యాయకత్వం చూపించారు.

16 నెలలు జైల్లో ఉండి 12 ఛార్జ్ షీట్లు ఎదుర్కొంటున్న జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఏ మరక లేకుండా ఉన్నారు. తనకి కూడా ఏదో ఒక మరొక అంటిస్తే ప్రజల్లో పలచన చేయాలి అనే ఆలోచన తప్ప వేరే ఆలోచన ఏమీ లేదు.

ప్రజలందరూ అర్థం చేసుకున్నారు. ఈ ముఖ్యమంత్రి జగన్ పెట్టిన కేసులన్నీ కూడా తప్పుడు కేసులు అని నువ్వేదో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కేసులు పెట్టి ఉంటే ప్రజలు ఏమైనా ఆలోచించేవారు ఏమో కానీ ఇంకో నాలుగు నెలల్లో ఎలక్షన్ కి పోతా ఉంటే మమ్మల్ని ప్రజల మధ్యకు వెళ్ళనీయకుండా చేయాలనో, మా శ్రేణులను నిర్వీర్యం చేయాలనో, మా కార్యకర్తల మానసిక ధైర్యాన్ని దెబ్బతీయాలి అని తప్పుడు ఆలోచనలతో చేస్తా ఉన్నాడు.

ఈ అంశాలన్నీ కూడా ప్రజలు అర్థం చేసుకున్నారు.

మధ్యంతర బెయిల్ కండిషన్లో ఈనెల 28 వరకు అప్లై అవుతాయి. ఆ తర్వాత రెగ్యులర్ బెయిలు. చంద్రబాబు నాయుడు తన పని చేసుకోవచ్చు రాజకీయ మీటింగ్లు కానీ ర్యాలీలు కానీ సభల్లో మాట్లాడటం కానీ చేసుకోవచ్చు. హైకోర్టు వారు చెప్పింది ఏంటి అంటే ఈ కేసు గురించి మాట్లాడవద్దు అని. ఒక ఎఫ్ ఐ ఆర్ లో పేరు పెట్టినంత మాత్రాన అతను ముద్దాయి కాదు.అన్నారు.

42 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ, ప్రతి రెండు సంవత్సరాలకి మేము సభ్యత్వం చేర్పిస్తాము. వంద రూపాయలు సభ్యత్వం అంటే కోట్ల రూపాయలు డబ్బులు వస్తూ ఉంటాయి, మాకు కార్యకర్తల సంక్షేమ నిధి ఉంది. కార్యకర్తలకు ఇన్సూరెన్స్ ఉంది.

మీ వైసీపీ పార్టీ అకౌంట్ లో ఎన్ని కోట్ల సొమ్ము ఉందో బహిరంగం గా చెప్పండి?

స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముందు 470 కోట్లు అన్నారు తర్వాత 370 కోట్లు అన్నారు ఆ తర్వాత 250 కోట్లు అన్నారు చివరికి 27 కోట్లు పార్టీ అకౌంట్లోకి వచ్చాయి అని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

జగన్ రెడ్డి నియంతపాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు గారు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారు.మద్దికెర కైలాస్.అన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీఓ ను సవరించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో విడుదలచేసిన జీవోను సవరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలో జరిగిన స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ డి మౌలాలి జిల్లా ఉపాధ్యక్షులు, మాదల శ్రీనివాసులు, మద్దయ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ జగన్మోహన్, పాణ్యం నియోజకవర్గం అధ్యక్షులు సుబ్బయ్య ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సహాయ కార్యదర్శి రంగస్వామి, బనగానపల్లె నియోజకవర్గం ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి,నరసింహారెడ్డి, మండలం ప్రకాశం అధ్యక్షులు చంద్రశేఖర్ బేతంచెర్ల ఫెడరేషన్ నాయకులు సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ జాషువా, సహాయ కార్యదర్శి ఇక్బాల్, సభ్యులు సుబ్బరాయుడు శ్రీనివాసులు , జాకోబ్, రాజు అబ్దుల్ మజీద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15 మహాసభలు విజయవంతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:

నంద్యాల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు నవంబర్ 17 18 19 తేదీన పట్టణంలోని హారున్ ఫంక్షనాల్లో జరగడం జరిగింది ఈ మహాసభలు విజయవంతం కోసం సహకరిస్తూ కృషి చేసిన ప్రజలకు వ్యాపారస్తులకు మీడియా మిత్రులకు మేధావులకు నంద్యాల జిల్లా సమితి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.

స్థానిక పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు..పి సుంకయ్య మోటారాముడు. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బారాయుడుఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడుమాట్లాడుతూ.




ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు 17వ తేదీ భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించడం అనంతరము18 19 తేదీలలో పట్టణంలోని హారున్ ఫంక్షన్ హాల్ నందు ప్రతినిధుల సభ నిర్వహించడం జరిగిందని . ఈ మహాసభలలో రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సృష్టించిన మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటలతో పాటు మద్యపాన నిషేధం అమలు చేయాలని. వంటగ్యాస్ సిలిండర్ ధర 500 రూపాయలకే ఇవ్వాలని. నిత్యా వసర ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని అనేక తీర్మానాలు అమలు చేసేందుకు పోరాటా ల ద్వారా ముందుకు పోవాలని తీర్మానించడం జరిగిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహాసభలు విజయ వంతం చేసిన సిపిఐ. ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు. మీడియా మిత్రులకు సహకరిస్తూ విజయవంతం చేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# ములసాగరంకు చెందిన ఆటో డ్రైవర్ వెంకటేస్ నిజాయితీ...

తొమ్మిది లక్షల విలువగల వస్తువులతో కూడిన బ్యాగ్ పోలీసులకు అందజేత

సీసీ కెమెరాలు సహాయంతో త్వరగా కనిపెట్టామన్న వన్ టౌన్ పోలీసులు

వన్ టౌన్ పోలీస్ లను అభినందించిన ఉన్నతాధికారులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:

నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ కి చెందిన గుండా. సుబ్బరత్నమ్మ %ఔ/శీ% లేట్ శేషు పని అనే ఆమె నంద్యాల టౌన్ లోని గిరినాథ్ సెంటర్ వద్ద ఆటో ఎక్కి బాలాజీ కాంప్లెక్స్ వద్ద దిగి తన కొడుకు ఇంటి వద్దకు వెళ్లి చెక్ చేసుకోగా తాను తెచ్చుకున్న బాగ్ ఒక్కటి కనిపించలేదు, వెంటనే ఆమె పోలీసులు స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేసారు వెంటనే సి ఐ ఆదేశాల మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి %ఎ% కెమెరాలు చెక్ చేయగా ఆటో నెంబర్ ద్వారా ఆటో డ్రైవర్ ను అడగగా తాన ఆటో లో ఉన్న బ్యాగ్ ను తీసి పోలీసులకు ఇవ్వడం జరిగింది.అందులో 1 నక్లిస్, 6 గాజులు, 1 రింగ్ వాటి బరువు సుమారు 15 తులాల ఉంటుంది మరియు 8900 కాష్ ఉన్నది, వాటి వాల్యూ సుమారు 9 లక్షలు పైన్ ఉంటుంది. ఆటో డ్రైవర్ తాను నిజాయితీని చాటుకున్నాడు. అందులో ఉన్న బంగారు సంచి తో పాటు డబ్బులు కూడా

సుబ్బరత్నమ్మ కి నంద్యాల పోలీసులు (వన్ టౌన్ సిఐ రామకృష్ణ గారు మరియు ఎస్ఐలు సుబ్బరామిరెడ్డి, పుల్లయ్య) వారికి అప్పగించారు. ఆటో డ్రైవర్ ను అభినందిస్తూ నిజాయితీపరుల వల్ల సమాజానికి మానవజాతికి మేలు జరుగుతుందని పోలీసులు అభినందించారు.

ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి విలువైన వస్తువులను కనిపెట్టి తమకు అందించిన నంద్యాల వన్ టౌన్ పోలీస్ వారి సేవలకు సంతృప్తి చెంది తమ సంతోషాన్ని వ్యక్తపరిచిన బాధితులు

సీసీ కెమెరాలు ఉండడం వల్లనే సులభంగా ఆటోను కనిపెట్టడం జరిగింది.

# మహానందీశ్వర ... ఏమి దుస్థితి అయ్యా మాకు.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 20:ద కేదారేశ్వర వ్రత నోములు నోచుకోవడానికి రెండు వందలు రూపాయలు ఇచ్చి ఎండలో కూర్చొని నోచుకోవాలనా...? ఆదాయం పైనే కాదు దృష్టి. భక్తుల అవస్థల పైన కూడా దృష్టి పెట్టండి మహాప్రభో ...!! భక్తుల నుంచి ఎన్నో రకాల డబ్బులు పిండుకోవడానికి ఆలోచిస్తున్నారే గాని, పిల్లాపాపలతో వచ్చి నోముల దారాలు కట్టించుకోవడానికి ఎండలోనే కూర్చోవాలి నా మహా నందీశ్వరయ్య ...? నీ దర్శనానికి ప్రత్యేకంగా 50 రూపాయలు 150 రూపాయలు 200 రూపాయలు టికెట్లు ప్రత్యేకంగా తీసుకున్నాము అంటూ ఆవేదన పడుతున్నారు. శ్యామ్యానాలు వేసి వసతులు కల్పించడానికి ఒకరిపై ఒకరు చెప్పుకోవడమే కానీ, భక్తితో వచ్చే వారిని ఆదరించి , ఆప్యాయతతో, హైందవ ధర్మ పరిరక్షణలో దేవస్థానం తరపున మా వంతు మీకు సంపూర్ణ సహకారం అందిస్తామన్న నాథుడే లేకపాయే.ఏమిటి శివయ్య, మహానంది ఈశ్వరయ్య, కామేశ్వరమ్మ మీరైనా వారికి మాపై దయ కలిగేలా వసతులు కల్పించేలా చూడమని చెప్పండి అంటూ భక్తులు ఆవేదనతో ఆ దేవదేవులను మన: పూర్వకంగా భక్తులు ప్రార్థిస్తున్నారు.



# తాటాకు చప్పుళ్లకు బెదరం..!

ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీకి స్పష్టత ఉందన్న ఆమె.. తొమ్మిదిన్నరేళ్ళలో అవినీతిరహిత పాలన చేసిన మోడీ.. దేశంలో సుపరిపాలన అందిస్తుంటే రాష్ట్రంలో అధికార పార్టీ స్వపరిపాలన చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక, విధ్వంసకర, వినాశకర పాలన సాగిస్తున్నారు.. దేవుడి విగ్రహాల నుంచి, గర్బ గుడిలో ఉన్న విగ్రహాలను కూడా ధ్వంసం చేస్తున్నారు.. మోడీ అన్నీ కులాలకు న్యాయం చేయాలని పాలన చేస్తుంటే.. సీఎం జగన్ సామాజిక, సాధికార యాత్రల పేరిట మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు.. సామాజిక, సాధికార యాత్రలు చేసే నైతిక హక్కు ఉందా..? అని నిలదీశారు.

రాష్ట్రంలో విపక్షాలపై జరుగుతున్న దాడులు అందరికీ తెలుసు.. ఎస్సీ, బీసీలకు న్యాయం చేసే పరిస్థితి లేదు అన్నారు పురంధేశ్వరి.. రాష్ట్రంలో శాంతి భద్రతలు సక్రమంగా అమలు కాకుండా హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు.. రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుంది.. కరువు మండలాలపై సీఎం జగన్ శీతకన్ను వేశారని విమర్శించారు. రాష్ట్రంలో రైతులను అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం.. కరువు ప్రాంతాల్లో బీజేపీ ప్రతినిధులు తిరిగి అధ్యయనం చేసి కేంద్రం దృష్టికి తీసుకెళ్తుందన్నారు. ఇక, టీటీడీలో అన్యమతస్తులను చైర్మన్లుగా నియమిస్తున్నారు.. టీటీడీ హుండీ మీద వచ్చిన ఒక శాతం ఆదాయాన్ని దారి మళ్ళించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మున్సిపల్ శాఖ మీద వచ్చే ఆదాయాన్ని ఎందుకు దారి మళ్లించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో అవినీతి పెట్రేగి పోయి పరాకాష్టకు చేరింది.. గ్రామీణ అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చారని దుయ్యబట్టారు. సర్పంచ్ లకు ప్రభుత్వం చేసిన అన్యాయాలను తట్టుకోలేక ముగ్గురు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న ఆమె.. వ్యక్తిగత దూషణలకు దిగినా బీజేపీ వారి తాటాకు చప్పుళ్లకు బెదరదు.. ఏపీ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.

# స్పందన ఫిర్యాదులను చట్ట పరిదిలో విచారణ జరిపి న్యాయం చేస్తాం.

**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20: నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదిదారుల నుంచి 98 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఫిర్యాదులలో కొన్ని

1) నా కొడుకు నన్ను బాగాచూసుకుంటానని చెప్పి నాకున్న ఒక ఎకరం పొలం తన పేరున వ్రాయించుకొని దాని రఫీ మాభాషకు అమ్మినాడు.ఇప్పుడు నా కొడుకు అయిన రఫిల్ నేను నిన్ను సాకలేను అని నన్ను ఇంటి నుండి గెంటివేసినాడు.నాకు నేను ముసలి వాడిని నాకు న్యాయం చేయండి అని బిలలాడగూడూరు గ్రామానికి చెందిన షేక్.అబ్దుల్ అజీస్ జిల్లా అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2) నాకు బెంగుళూర్ నందు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని మహేంద్ర నావద్ద నుండి 1,60,000/- రూపాయలు తీసుకొని ఉద్యోగమ్ ఇప్పించకుండా 40,000/- మాత్రమే ఇచ్చి మిగితా డబ్బులు ఇవ్వకుండా నన్ను మోసం చేశాడని పెద్ద అయ్యలూరు గ్రామానికి చెందిన రాజేష్ నాకు న్యాయం చెయ్యండని జిల్లా అడిషనల్ ఎస్పీఅడ్మిన్ కు ఫిర్యాదు చేశారు.

3) నా పేరు శీలం.శ్రీనివాసులు నేను వికలాంగుడిని నేను నంద్యాల నుండి తిరిగి మా స్వగ్రామం అయిన వెంపెంట గ్రామానికి వెళ్తుండగా బండిఆత్మకూరు కరెంట్ ఆఫీసు వద్ద నాకు ట్రాక్టర్ దాని డ్రైవరు అజాగ్రత వలన రోడ్డు ప్రమాదం జరిగింది.అనంతరం




ట్రాక్టర్ ఓనర్ వాళ్ళు 30,000/- రూపాయలు చికిత్స నిమిత్తం ఇచ్చారు.కానీ నాకు చికిత్స కొరకు 3 లక్షలు ఖర్చు కావడం జరిగింది.కావున నాపైన దయ ఉంచి నాకు న్యాయం చెయ్యండని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కు ఫిర్యాదు చేశారు.

నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు , అడిషనల్ ఎస్పీజి.వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ ,నంద్యాల తాలూకా సి ఐ దస్తగిరి బాబు , సి ఐ చంద్రబాబు నాయుడు,సి ఐ సూర్యమౌళి పాల్గొన్నారు.

# ఆటోనగర్ కు స్థలాన్ని కేటాయించాలి.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 20:

శ్రీశైలం మండల తాసిల్దార్ రాజేంద్ర సింగ్ కు వినతి పత్రం ఇచ్చిఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏ బెనహర్ గౌరవ అధ్యక్షుడు ఆశీర్వాదం ఎస్ కే వలీ ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. సుండి పెంట గ్రామపంచాయతీ పరిధిలో ఆటోమొబైల్ కార్మికులకు ప్రభుత్వం ఆటో నగర్ స్థలాన్ని కేటాయించుట గురించి

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ దశలో పనుల నిమిత్తం. ఇక్కడికి వచ్చిన వారిలో. వారి వారి పిల్లలు ఇక్కడే పుట్టి ఇప్పుడే చదువుకొని. ఉపాధి కల్పన లేకపోవడంతో. ఆటోమొబైల్. మరియు చేతివృత్తులు చేసుకొనుచు హైదరాబాద్ శ్రీశైలం రహదారి పక్కన ఇరువైపులా కార్మికులు మెకానిక్ ఎల్లర్లుగా ఎలక్ట్రిషన్లుగా అనేక రకమైన చేతి.. వృత్తులు చేసుకుంటూ దాదాపు 150 మందికి ఉపాధి పొందుతున్నారు. గత ఏడు సంవత్సరాలు నుండి గత ప్రభుత్వాల అధికారుల దృష్టికి ఈ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని. అయితే ల్యాండ్ ఇరిగేషన్ పరిధిలో ఉందని. వారు చెప్పడం జరిగింది.

అయితే ప్రభుత్వం సున్నిపెంటను గ్రామ పంచాయతీగా ప్రకటించిందని ఇరిగేషన్ స్థలాన్ని గ్రామపంచాయతీరెవెన్యూ పరిధిలోకి తీసుకోవడం జరిగినది అయితే గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరెంటు మంచినీరు ఇండ్లు మరియు రోడ్లు మొదలగు వసతులు కల్పిస్తున్నారు. అందులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధిలో భాగంగా చేతివృత్తులు చేసుకొను వారికి పంచాయతీ పరిధిలో స్థలాలు కేటాయించి. ఆటోమొబైల్ కార్మికులకు ఆటోనగర్ స్థలాన్ని కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడాలని వీరి కుటుంబాల్ని ఆదుకోవాలని పై పొందుపరిచిన అంశాలని పెద్ద మనసుతో పరిష్కరించి మీ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తారని తమరిని కోరడమైనది సమస్యలపై తాసిల్దారుని కోరగా స్పందించిన ఆయన ఇరిగేషన్ నుండి



గ్రామపంచాయతీ స్థలాన్ని రెవెన్యూ కిఆటోనగర్ స్థలాన్ని. కేటాయించబడిన జిల్లా కలెక్టర్ దిష్టికి మరియు.ఉన్నత అధికారుల. దృష్టికి ఈ సమస్యను పరిష్కరించబడిన చూస్తామని ఆయన చెప్పడం జరిగింది వారిని కలిసి వారిలో ఐఎఫ్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు వై శీను ఈ మల్లికార్జున. ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాగ మల్లికార్జున నాగూర్ వలి. షేక్షావలి. బాబు.మస్తాన్. ఇరుపాను. సుల్తాను. పృధ్వీ రాజు నూకరాజు. ముత్తుజ విలియస్. అప్పలకొండ వెంకటేశ్వర్లు దుర్గా చెన్నకేశవ నాగేంద్ర. తదితరులు పాల్గొన్నారు.

# స్పందన వినతులను సత్వరమే పరిష్కరించండి.

**-జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 20:

జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

1) నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామ కాపురాస్తురాలు దస్తగిరమ్మకు పాము కాటు వల్ల తన కుడి చెయ్యి పనిచేయటం లేదని వికలాంగుల సర్టిఫికేట్ కోసం వెళ్తే టెంపరరీ సర్టిఫికేట్ ఇచ్చారని... దాని వల్ల పెన్షన్ రావడం లేదని కావున నాపై దయఉంచి పర్మనెంట్ సర్టిఫికేట్ ఇప్పించి పెన్షన్ మంజూరు అయ్యేలా చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) ఆళ్ళగడ్డ మండలానికి చెందిన పవిత్ర డోన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఉద్యోగం కోసం సహాయం చేయమని కోరగ ఉద్యోగం కచ్చితంగా ఇప్పిస్తానని హామీ ఇచ్చారని.. నా భర్త వికలాంగుడు మాకు ఎలాంటి ఆసరా లేదు నేను టీచర్ ట్రైనింగ్ చేశాను కావున నాపై దయ ఉంచి ఉద్యోగం ఇప్పించగలరని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.

3) చాగలమర్రి మండలానికి చెందిన ధనలక్ష్మి కి 2021వ సంవత్సరం నుండి అభయ హస్తం పథకం ద్వారా పెన్షన్ వస్తుందని అభయ హస్తం పేపర్ మీద



ఉంది కానీ ఇంతవరకు ఎలాంటి పెన్షన్ రావడం లేదని... నాపై దయఉంచి నాకు పెన్షన్ మంజూరు అయ్యేలా చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 165 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవిన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.



# సంక్రాంతికి బేతంచెర్లకు స్వచ్ఛమైన త్రాగునీరు.

**-ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.**

**-క్రిస్మస్ నాటికి గోరుకల్లు రిజర్వాయర్ నుంచి బుగ్గానిపల్లె నీటి శుద్ధి కేంద్రానికి నీటి సరఫరా.**

**-ఫిబ్రవరి ఆఖరికి డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా పుష్కలంగా తాగునీరు.**

**-యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసే దిశగా ప్రణాళిక, కార్యాచరణకు మంత్రి బుగ్గన చొరవ.**

**-ఆర్థిక మంత్రి బుగ్గనతో 'మేఘా' నిర్మాణ సంస్థ ఎండీ కృష్ణారెడ్డి కీలక సమావేశం.**

**-గోరుకల్లు రిజర్వాయర్ వద్ద పంపింగ్ స్టేషన్, బేతంచెర్లలో వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ సందర్శన.**

ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల, నవంబర్ 20:

సంక్రాంతి పండగ కల్లా బేతంచెర్లకు స్వచ్ఛమైన తాగునీరివ్వడమే లక్ష్యంగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనుల పూర్తికి కృషి చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. క్రిస్మస్ నాటికల్లా పాణ్యంలోని గోరుకల్లు రిజర్వాయర్ నుంచి బేతంచెర్లలోని బుగ్గానిపల్లె తాండలో నిర్మిస్తోన్న నీటి శుద్ధి కేంద్రానికి నీరు తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలాఖరుకల్లా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాలన్నింటికీ తాగునీరిస్తామన్నారు. అందులో భాగంగా సోమవారం బేతంచెర్లలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తో 'మేఘా' నిర్మాణ సంస్థ ఎండీ పీ.వి కృష్ణారెడ్డి కీలకంగా సమావేశమయ్యారు. గోరుకల్లు రిజర్వాయర్, బుగ్గానిపల్లె తాండలోని వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లను సందర్శించిన అనంతరం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన బేతంచెర్లలో సమీక్షా సమావేశం నిర్వహించారు.గోరుకల్లు రిజర్వాయర్ వద్ద నిర్మించే పంపింగ్ స్టేషన్ పనులు నాణ్యతగా చేయాలని మంత్రి బుగ్గన అధికారులను ఆదేశించారు. పైపులు, మ్యాన్ పవర్ కొరతపై దృష్టిసారించి మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు వేగంగా పూర్తయ్యేందుకు కావలసిన అటవీ, జాతీయ రహదారుల అనుమతులు సహా సవరించిన అంచనా మొత్తానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ప్రాజెక్టును త్వరిగతిన పూర్తి చేయడం కోసం మరో 600 మందిని వారంలోగా ప్రాజెక్టు మేనేజర్లు, ఇన్ ఛార్జ్ లు, కో ఆర్డినేటర్లు, కార్మికులను నియమిస్తామని మేఘా ఎండీ కృష్ణారెడ్డి మంత్రి బుగ్గనకు వివరించారు. 6 క్లస్టర్లను పూర్తి చేసేందుకు 20 బృందాలను నియమించుకుని రెండు షిఫ్టులుగా పని చేసేలా చర్యలు చేపడతామన్నారు. మూడవ క్లస్టర్ పనులు పూర్తి చేసేందుకు సాంకేతికంగా ఎక్కువ సమయం తీసుకునే అవకాశమున్న నేపథ్యంలో సమాంతరంగా మిగతా పనులపై దృష్టిసారిస్తామన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 పంప్ హౌస్ లు, రైల్వే క్రాసింగ్ లు, ఇటుక, విద్యుత్ పనులకు కావలసిన సమగ్ర వనరులను వారంలోగా అందుబాటులోకి తీసుకువస్తామని మేఘా బృందానికి ఆ సంస్థ ఎండీ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బలపాలపల్లె, బుగ్గానిపల్లె,ముగ్ధవరం ప్రాంతాల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సుగాలి మెట్ట దగ్గర వాటర్ పైప్ లైన్ కు అవసరమైన రక్షణ ఏర్పాట్లు చూడాలన్నారు. పైప్ ల కొరతను అధిగమించేలా అవసరమైతే విజయవాడ నుంచి పైపులను తీసుకువస్తామని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, మేఘా నిర్మాణ సంస్థ ఎండీ పీ.వీ కృష్ణారెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కలుజువ్వాలపాడు జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఇంట్రెప్రెనేరియల్ మైండ్సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాము మేనేజర్

ద

తర్లుపాడు మండలం కలజువ్వలపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను ఈయండిపి మేనేజర్ టి రమణ కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి గురించి విద్యార్థులకు అర్ధవంతంగా వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండే వినూత్నమైన ఆలోచనలు కలిగి వుండాలని భవిషత్ లో మంచి శాస్త్రవేత్తలు గా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. శ్రీలక్ష్మి, కె. పోలయ్య, జి. రామారావు, విజయకుమార్, వేణు పాల్గొన్నారు

# నంద్యాల వైసీపీలో ఒకవైపు సర్దుబాటు.. మరోవైపు దిద్దుబాటు..!

**-వైసీపీ అసంతృప్తిపై శిల్పా దృష్టి.**

**-రంగంలోకి దిగిన మోహన్ రెడ్డి.**

**- శిల్పాతో సమావేశమైన చైర్ పర్సన్.**

**- మరో నాయకుడికి శిల్పా మందలింపు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:

అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతిపై మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. రెండు రోజుల క్రితం నంద్యాలకు వచ్చిన ఆయనను వైసీపి లోని కొందరు అసమ్మతి నేతలు ఆయనను కలిశారు. అందులో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సాతోపాటు ఆమె భర్త, శిల్పా మోహన్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నంద్యాల మున్సిపాలిటి కేంద్రంగా తమపై అధికార యంత్రాంగంతోపాటు అధికార పార్టీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఆమె శిల్పా కు వివరించినట్లు తెలుస్తోంది. ఒక సమయంలో తన సొంత వార్డులో పనులు చేయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆమె ఆయన దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలుస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఆమె ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం లేదు. చైర్ పర్సన్ వర్గీయులతోపాటు ఎమ్మెల్యే వర్గీయులు ఆమె అనారోగ్య కారణంతో హాజరు కానట్లు చెప్పుకొస్తున్నారు. చైర్ పర్సన్ గత వారం రోజుల నుంచి మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళడం లేదు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డితో రెండవసారి విభేదాలు తలెత్తినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మహిళా అని చూడకుండా మున్సిపల్ అధికారుల్లో ఉన్నతాధికారి ఒకరు ఆమె పట్ల దురుసుగా మాట్లాడుతున్నట్లు చైర్ పర్సన్ వర్గీయులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. చైర్ పర్సన్ సామాజిక వర్గానికి చెందిన కొందరు ఈ విషయాన్ని నంద్యాల అధిష్టానం దృష్టికి పలుసార్లు తీసుకొని వెళ్లినట్లు సమాచారం. మున్సిపల్ ఉన్నతాధికారులతో మాట్లాడతామని అధిష్టానం పెద్దలు సామాజిక వర్గానికి చెందిన పెద్దలతో చెప్పినట్లు తెలుస్తోంది. గతంలో ఒకసారి కమిషనర్, చైర్ పర్సన్ కు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా మున్సిపాలిటిలో జరుగుతున్న పలు విషయాలు తన దృష్టికి తీసుకొని రాకుండా మున్సిపల్ అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటుండటంతో ఆమె అధికారులతో ఒకటి, రెండుసార్లు చెప్పి చూసినట్లు తెలుస్తోంది. అధికార యంత్రాంగంలో మార్పు రాకపోవడంతోపాటు కొద్దిరోజుల క్రితం ఒక అంశంపై మున్సిపల్ ఉన్నతాధికారితో మాట మాట జరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె కార్యాలయానికి వెళ్ళకపోవడం అటుంచి చివరకు ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ








వచ్చారు. ఈ క్రమంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి నంద్యాలకు వచ్చారని తెలుసుకున్న చైర్ పర్సన్ కుటుంబ సభ్యులు ఆయనను కలసి అన్ని విషయాలను వివరించినట్లు తెలుస్తోంది. అన్ని తాను చూసుకుంచానని యదావిధిగా కార్యాలయానికి వెళ్లాలని సూచించడంతోపాటు మీ పని మీరు చేసుకోమని చెప్పినట్లు తెలుస్తోంది. అంతకు ముందు నంద్యాల మున్సిపాలిటికి చెందిన మరో నాయకుడు శిల్పా మోహన్ రెడ్డితో కలసినట్లు తెలుస్తోంది. ఆ నాయకుడిని శిల్పా మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మందలించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఒక సమయంలో నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అంతే స్థాయిలో హెచ్చరించారన్న ప్రచారం సాగుతుంది. ఊహించని పరిణామంతో సదరు నాయకుడు విస్తు పోవడం తోపాటు అక్కడి నుంచి జారుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆసంతృప్తి, అసమ్మతి సెగలు బయట పడటంతో శిల్పా మోహన్ రెడ్డి రంగంలోకి దిగారు. ఒకవైపు సర్దుబాబుతోపాటు మరో వైపు దిద్దుబాటు చర్యలను చేపడుతూనే లక్ష్మణరేఖ దాటే నాయకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. నంద్యాల మున్సిపాలిటి కేంద్ర బిందువుగానే ద్వితీయ శ్రేణి నేతల మధ్య విభేదాలు పొడచూపుతుండటంతో ఆయన మున్సిపాలిటిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. చైర్ పర్సన్ వర్గీయులు ఆసంతృప్తితోనే సమావేశం నుంచి బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఉన్నతాధికారి నంద్యాలలో అందుబాబులో లేకపోవడంతో ఫోన్లో మాట్లాడినట్లు తెలుస్తోంది.